మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక


AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 110 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | వెల : 2-00




## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు
- విచారణ ముమ్మరం చేసిన సిట్
- మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్

స్వర్ణసాగరం అమరావతి

ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు - మిగతా3లో

# మెగా డీఎస్సీ వచ్చేసింది

- 16,347 పోస్టులకు షెడ్యూలు విడుదల
- 3 నెలల్లో ప్రక్రియ పూర్తయ్యేలా షెడ్యూల్
- టెట్, ఎస్సీ వర్గీకరణ కోసం రెండుసార్లు వాయిదా
- జూన్ 6 నుంచి జూలై 6 వరకు నియామక పరీక్షలు

మెగా డీఎస్సీ -2025 పరీక్షా షెడ్యూల్

| క్ర.సం. | వివరణ | తేదీ |
|---|---|---|
| 1 | నోటిఫికేషన్ జారీ & సమాచార బులెటిన్ ప్రచురణ | 20.04.2025 |
| 2 | ఆన్ లైన్ ద్వారా ఫీజుల చెల్లింపు & అప్లికేషన్ గడువు | 20.04.2025 - 15-05-2025 |
| 3 | మాక్ టెస్ట్ (నమూనా పరీక్ష) | 20.05.2025 నుండి |
| 4 | హాల్ టికెట్లు డౌన్లోడ్ | 30.05.2025 నుండి |
| 5 | **పరీక్ష తేదీలు** | **06.06.2025 నుండి 06.07.2025** |
| 6 | ప్రాథమిక కీ విడుదల | అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక కీ విడుదల చేస్తారు. |
| 7 | అభ్యంతరాల స్వీకరణ | ప్రాథమిక కీ విడుదల తరువాత 7 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. |
| 8 | తుది కీ విడుదల | అభ్యంతరాలు స్వీకరణ గడువు ముగిసిన 7 రోజుల తర్వాత తుది కీ విడుదల చేస్తారు. |
| 9 | మెరిట్ జాబితా విడుదల | తుది కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత మెరిట్ జాబితా ప్రకటిస్తారు. |

స్వర్ణసాగరం అమరావతి

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి షెడ్యూల్ విడుదల చేసింది. టీచర్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేయనుంది. 3 నెలల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేసేలా షెడ్యూలు రూపొందించిం ది. సీఎం చంద్రబాబు పుట్టినరోజు నాడే ఈ మేరకు ప్రకటన వెలువడనుండటం విశేషం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో 13,192 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీజీటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో భర్తీ చేయనుంది. నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత 45 రోజుల్లో రాత పరీక్షలు ప్రారంభమవుతాయి. జూన్ 6న ప్రారంభమయ్యే పరీక్షలు జూలై 6 వరకు కొనసా గుతాయి. పరీక్షలు ముగిసిన వెంటనే ఎప్పటికప్పుడు ప్రాథమిక 'కీ'ని విడుదల చేస్తారు.కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీఎస్సీ ఫైలుపైనే చంద్రబాబు తొలి సంతకం చేశారు. ఆ వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని భావించారు. కానీ టెట్ నిర్వహణ కోసం కొంతకాలం వాయిదా వేశారు. ఈలోగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో అనుకూలమైన తీర్పు రావడంతో రెండోసారి వాయిదా పడింది. తాజాగా వర్గీకరణ ప్రక్రియ పూర్తికావడంతో మెగా డీఎస్సీ షెడ్యూల్ జారీ చేశారు.




# నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

- జీవీఎంసీ మేయర్ పీఠం కూటమిదే
- వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడడంతో 'కూటమి' బలం పెరిగింది
- జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు

స్వర్ణసాగరం విశాఖ కార్పొరేషన్


మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై 'కూటమి' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఇన్‌ఛార్జ్ కమిషనర్, కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడడంతో 'కూటమి' బలం పెరిగింది. జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు. సమావేశానికి ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిపి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. వీరంతా అవిశ్వాస తీర్మానానికి - మిగతా3లో



## నేడు బాబు 75వ జన్మదిన వేడుకలు

### ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ఏర్పాట్లు




స్వర్ణసాగరం అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభిస్తారు. అనంతరం చంద్రబాబుపై ఇటీవల రూపొందించిన ఓ పాటను విడుదల చేస్తారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మరోవైపు.. అసెంబ్లీ కమిటీ హాలులో చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, విక్రమ్ పూల రూపొందించిన రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు హాజరుకానున్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు



- చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఇది
- అన్యాయమైన రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్నారు
- మీ అప్రజాస్వామిక విధానాలకు దేవుడు, ప్రజలే గుణపాఠం చెప్తారు.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి








మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.


# రెండు దశాబ్దాల తర్వాత 'బంధం' కలుస్తోంది!


ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**





తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ' మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**


దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చుంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్రతో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి 'పుష్ప 2' పాటకు స్టెప్పులు వేశారు. 'పుష్ప 2' పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ 'పుష్ప-2'సినిమాలోని 'సూసేకీ'అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

# విజయసాయి మాటలు నమ్మొద్దు

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఓ ఆడియో సందేశం వెలువరించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణల పట్ల ఆయన ఈ ఆడియో క్లిప్పింగ్ ద్వారా బదులిచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్ వరుస నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్ కసిరెడ్డి అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి చెప్పే మాటలు నమ్మొద్దంటూ మీడియాకు రాజ్ కసిరెడ్డి ఆడియో విడుదల చేశారు. త్వరలోనే విజయసాయి బండారం బయటపెడతానన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తానని తెలిపారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు. కొద్దిరోజులుగా తనపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు.

"సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించా. మార్చిలో సిట్ అధికారులు మా ఇంటికి వచ్చారు. నేను లేనప్పుడు మా అమ్మకు నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా. న్యాయపరమైన రక్షణ తర్వాత విచారణకు హాజరవుతా. సాక్షిగా పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని లాయర్లు చెప్పారు. అందుకోసమే న్యాయస్థానాన్ని ఆశ్రయించాను" అని రాజ్ కసిరెడ్డి తెలిపారు.



ఆడియో క్లిప్పింగ్ లో రాజ్ కసిరెడ్డి ఏమన్నారంటే... "లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు నాకు రెండు సార్లు నోటీసులు పంపారు. నాపై వచ్చిన ఆరోపణల పట్ల నేను న్యాయపరంగా పోరాటం చేస్తున్నా. సిట్ నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయపరమైన రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ముందస్తు బెయిల్ కోసం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నా. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. న్యాయపోరాటం ముగిశాక మీడియాను పిలిచి విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం చెబుతా" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి... విజయసాయిని 'బట్టేబాజ్ మనిషి' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఒకవైపు వాదనలు విని మీడియాలో వార్తలు ప్రసారం చేయొద్దని, తన వాదన కూడా వినాలని, త్వరలోనే మీడియా ముందుకు వచ్చి విజయసాయి వ్యవహారంతో సహా అన్ని విషయాలు చెబుతానని వెల్లడించారు. కాగా, సిట్ నోటీసులకు తాను స్పందించానని రాజ్ కసిరెడ్డి వెల్లడించారు. నోటీసులపై తన న్యాయవాదులను సంప్రదించగా, సిట్ మిమ్మల్ని సాక్షిగా పేర్కొంటోందని, అయితే అరెస్ట్ చేసే అవకాశముందని వారు చెప్పారని వివరించారు. తనకు సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని కసిరెడ్డి ఆడియోలో అంగీకరించారు. మొదటి నోటీసు తాను లేని సమయంలో తన తల్లికి ఇచ్చారని, రెండో నోటీసు మెయిల్ ద్వారా పంపి మరుసటి రోజే విచారణకు రమ్మన్నారని తెలిపారు. విచారణకు సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో స్పష్టం చేయాలని సిట్ ను కోరినట్లు తెలిపారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌లోకి విజయసాయి

**నెల్లూరు :** రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లూ పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో



చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# మళ్లీ నెల్లూరుకు అనిల్

**నెల్లూరు :** మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని




తెలిసింది. ఈ మేరకు జగన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రసుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

తాడేపల్లి: చంద్రబాబు అరాచకాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. "చంద్రబాబు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని.. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ, గూండాయిజం చేస్తూ, ప్రలోభాలు, బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా



ఉన్న బీసీ మహిళను పదవినుంచి దించేయడం, మీరు చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం 98 డివిజన్లు ఉన్న విశాఖపట్నం కార్పొరేషన్‌లో వైఎస్సార్‌సీపీ గుర్తుపై పోటీచేసి 58 స్థానాలను మా పార్టీవాళ్లు గెలుచుకోగా, టీడీపీ కేవలం 30 సీట్లు మాత్రమే గెలిచింది. మరి మీకు మేయర్ పదవి ఏరకంగా వస్తుంది? ..బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ యాదవకులానికి చెందిన మహిళను మేం మేయర్ పదవిలో కూర్చోబెడితే, మీరు అధికార దుర్వినియోగం చేస్తూ, కోట్లాది రూపాయలతో ప్రలోభపెట్టి, పోలీసులను దుర్వినియోగం చేస్తూ, బెదిరిస్తూ, అప్పటికీ లొంగకపోతే మా పార్టీ కార్పొరేటర్లు విడిది చేసిన హొటల్‌పై మీ నాయకులతోనూ, పోలీసులతోనూ దాడులు చేయించారు. దీనికి సంబంధించిన సీసీ కెమెరా వీడియోలు ఇప్పుడు ప్రజల ముందే ఉన్నాయి. మరి దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? అవిశ్వాసం ప్రక్రియ స్వేచ్ఛగా జరిగిందని అనుకోవాలని అంటారా? అధికార దుర్వినియోగం కాదా ఇది?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "మరో ఏడాది గడిస్తే ఇప్పుడున్న కౌన్సిల్ పదవీకాలం పూర్తవుతుందని తెలిసీ, మళ్లీ ఎన్నికలు వస్తాయని తెలిసి కూడా, ప్రజలకు ఫలానా మంచి చేశాను అని చెప్పి ఓట్లు అడిగే ధైర్యం చంద్రబాబూ.. మీకులేదు. అందుకే అన్యాయమైన రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్నారు. మీ అప్రజాస్వామిక విధానాలకు దేవుడు, ప్రజలే గుణపాఠం చెప్తారు. ఇన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు గురిచేసినా తలొగ్గక పార్టీవైపు, ప్రజలవైపు నీతి, నిజాయితీగా నిలబడి చిత్తశుద్ధి చాటుకున్న వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లను, అలాగే వామపక్షాలకు చెందిన కార్పొరేటర్లను అభినందిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమకు అధికారం లేకపోయినా అధికార దుర్వినియోగం, కండబలంతో వాటిని చేజిక్కించుకోవడానికి చంద్రబాబుగారి కుటిల ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొని నిలబడుతున్న మా పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు మరోసారి హ్యాట్సాప్ చెప్తున్నా" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

-మొదటిపేజీ తరువాయి

వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

-మొదటిపేజీ తరువాయి

మద్దతుగా ఓటు వేయగా.. కౌన్సిల్ సమావేశాన్ని వైకాపా సభ్యులు బహిష్కరించారు. దీంతో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పదవిని కోల్పోయారు.

కూటమి నేతల సంబరాలు..

వైకాపా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాల్లో మునిగితేలారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు చేసుకున్నారు.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

**తిరుపతి :** అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా?తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట.ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట.దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట.తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది.

# సౌత్ ఆములూరు ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక కార్యక్రమం..

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 19**

మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదర్శ ప్రాథమిక పాఠశాల గా చేయడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా వారి పాఠశాల సిబ్బందితో కలిసి గ్రామంలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో నమోదు కొరకు అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం వారు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేసి ఉన్నారని గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ఊరిలోని ప్రభుత్వ బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అందుకు సంబంధించిన కరపత్రాలతో ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రస్తుతం ఉన్నత స్థాయి అధికారులుగా పనిచేస్తున్న అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని, గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందాలంటే పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు వారి పిల్లలను గ్రామంలో ఎంతో చరిత్ర కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ఎంతో ముఖ్యమని నేడు రాష్ట్ర ప్రభుత్వం బాల బాలికల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ కొరకు అనేక సౌకర్యాలను ప్రభుత్వ బడులలో ఏర్పాటు చేసి ఉందని వాటినన్నింటిని విద్యార్థుల తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకోవాలని తెలియజేశారు. పై కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆర్. సువార్త, వైస్ చైర్మన్ వి. గిరిజ కుమారి ఉపాధ్యాయులు కె. వసంత లక్ష్మి, కె.హెప్సీ విద్యుల్లత, బి. కృష్ణవేణి పాల్గొన్నారు.



# గంజాయి బ్యాచ్ మారణాయుధాల రౌడీయిజం పై చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్లో కూటమి నేతల ఫిర్యాదు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో గంజాయి వనాలను పెంచి యువత నీ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలను చేసింది వైసిపి ప్రభుత్వం. లినేడు ఎక్కడైతే యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజంలో విద్రోహ శక్తులుగా తయారవుతున్నారో వాళ్ళందరి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా గ్రామాలలో తిరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ.లినేడు కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కలిసి తోటపల్లి గూడూరు మండల పోలీస్ స్టేషన్ నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లిపోలీసు వారు బండి కాయితాలు లైసెన్సు సి బుక్ తో పాటు వారి దగ్గర మా రణాయుధాలు ఉన్నాయా మ ద్యం సేవించి తిరుగుతున్నారా అనేటువంటి విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని కూటమి తరపున తెలియజేస్తూ ఎవరైనా సరే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన మారణాయుధాలతో తిరిగిన ఎవరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి తరపున విన్నవించు కుంటున్నాం.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ AMC డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు అంకె సందీప్, రాయపు పవన్, నాసిన గణేష్ ,రాకేష్, అన్నం నవీన్, నాసిన హరీష్, శివయ్య, మహమ్మద్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు జితేంద్ర, మన్యం మధుసూదన్, బాబు ,రమేష్, వెంకటేష్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



## హెచ్ఎం వెంకటేశ్వర్లు

**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 19:**

మండలంలోని ఆర్మేనిపాడు ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణఆంధ్ర –స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం హెచ్ఎం వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశుభ్రసము చేయించారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం అధ్యక్షులు ముప్పాళ్ల అశోక్ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.విద్యార్థులకు పరిశుభ్రత మరియు వన సంరక్షణ గురించి తెలియజేశారు. క్రమశిక్షణతో కుడిన విద్య గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయఉలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనిగిరి పట్టణంలో దాహం దాహం ప్రజలు కేకలు



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

కనిగిరి పట్టణంలో గత నాలుగు రోజులుగా సాగరు మంచినీరు సరఫరా జరగకపోవడంతో కనిగిరి పట్టణ ప్రజలు దాహం దాహం వేస్తుందని తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేస్తున్నారు.వాటర్ ట్యాంక్ వద్ద కేవలం రెండు కుళాయిల ద్వారా నీరు వదలతుండడంతో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నీటి సరఫరా నిలిచిపోతుందని అధికారి యంత్రానికి ఎంత చెప్పిన నిద్ర వ్యవస్థలో కునారిల్లుతున్నారు. ఇప్పటికైనా కనిగిరి ప్రజలు దాహార్తిని తీర్చాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాణిపాకంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

## కార్యక్రమంలో ఆలయ అధికారులు

**కాణిపాకం ఏప్రిల్ 19 స్వర్ణ సాగరం**






కాణిపాకంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటిగా సిబ్బందితో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది, ఆ తరువాత ర్యాలీగా దేవస్థానం అతిథి గృహం నుండి బస్టాండు అన్నదానం తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈవో ఆఫీస్, మాడా వీధులు ప్రాంతాల్లో పరిశుభ్రత నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, దేవస్థానం సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ- వేస్ట్ సేకరిద్దాం.. సురక్షితంగా రీసైకిల్ చేద్దాం





## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం సీఎం చంద్రబాబు నాయుడు వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ"స్వర్ణాంధ్ర–2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నామన్నారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ–వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసఫ్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్ మెప్మా అధికారి కే రఘు ఆరోగ్య సిబ్బంది మెప్మా సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి నాట్యశాల బెంగళూరు వాస్తవ్యులు భరతనాట్యం

**కాణిపాకం ఏప్రిల్ 19 స్వర్ణ సాగరం**



కాణిపాకం వైష్ణవి నాట్య శాల బెంగళూరు వాస్తవ్యులు బృందం భరతనాట్యం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దేవస్థానం నందు శనివారం సాయంత్రం కళాని వేదనలో భాగంగా ఆస్థాన మండపం నందు వైష్ణవి నాట్యశాల బెంగళూరు వాస్తవ్యులు బృందం భరతనాట్యం, సాయంత్రం పుష్కరనిలో హరికథ మరియు అన్నమయ్య కీర్తనలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని భక్తులు తిలకించారు. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు విచ్చేసి పాల్గొని కళాకారులను అభినందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు చిత్రపటం అందజేశారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ర్యాలీ

## విద్యార్థులచే మానవహారం, ప్రతిజ్ఞ

## ఎంపీడీవో విజయలక్ష్మి

**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 19:**





ఓజిలి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో విజయలక్ష్మి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి గోని సంచులు బ్యాగులను వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణ కాలుష్యం పెరిగి అనేక సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటితే వర్షాలు సమృద్ధిగా కురిసి అన్నిటికి మేలు చేస్తాయని తెలియజేశారు. అనంతరం ఓజిలి ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో డిటి మధుసూదన్ రాజు, ఎంఈఓ శైలజ, ఏపీఎం పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శి కస్తూరయ్య, అంగన్వాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దంతాల పరిశుభ్రతతో మానసిక ప్రశాంతత



## కార్యక్రమంలో వైద్యాధికారులు

**కాణిపాకం, ఏప్రిల్ 19 స్వర్ణ సాగరం**

ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ 2025 మాస ఉత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా ఐరాల మండలం కానిపాకం గ్రామం నందు గల కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ స్వాతి సింధూర ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ 2025 మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర రావు , కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ స్వాతి సింధూర డాక్టర్ టి రాజేశ్వరి లు పాల్గొని నోటి ఆరోగ్యం ఎంత అవసరమనేది వివరించడం జరిగింది , గ్రామం నందు అవగాహన సదస్సు , ర్యాలీ ని నిర్వహిస్తూ నోటి ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నోటి పరిశుభ్రత దంతాల పరిశుభ్రత ద్వారానే వ్యక్తికి మానసిక ప్రశాంతత లభిస్తుంది( ఏ హ్యాపీ మౌత్ ఈజ్ ఏ హ్యాపీ మైండ్ ) అనే థీమ్ ని పరిచయం చేశారు మరియు నోటి క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు ,ఏఎన్ఎంలు ,ఎం ఎల్ హెచ్ పి లు ,ఆశాలు పాల్గొన్నారు.

# కనిగిరి మున్సిపల్ అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం వద్ద డ్రైనేజ్ కాలువలో చెత్త వ్యర్థాలు పేరుకుపోవడంతో పారిశుధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేయించారు. చాలా రోజుల నుండి మున్సిపల్ అధికారులు డ్రైనేజ్ కాలువలు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రంగా ఉందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేశారు.కనిగిరి పట్టణంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఊపందుకున్న వరి నాట్లు





## 2750 హెక్టార్లు మేర వరి సాగు

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 19.**

ప్రస్తుతం వ్యవసాయ బోర్ల కింద రెండో పంటగా వరిసాగు పనులు పలు ప్రాంతాల్లో రైతులు ముమ్మరంగా చేస్తున్నారు. ఇటీవల తెలుగు గంగా జలాలను చెరువులకు, స్వర్ణముఖి నదికి విడుదల చేయడంతో అన్నదాతలు సేద్యం పనులు ముమ్మరంగా చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ మంది రైతులు వ్యవసాయ బోర్ల ఆధారంగా వరిసాగు పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు 2750 సెక్టార్ల మేరకు వరి సాగు చేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. వ్యవసాయ పొలాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దూరప్రాంతాల నుంచి వచ్చిన వలస కూలీలు నారుమడులు సిద్ధం చేసుకోవడం, పొలం గట్ల శుభ్రం చేసే కూలీలతో పనులు చేయించడం, ట్రాక్టర్లతో దుక్కి దున్నడం, ఎడ్లమాలతో భూమిని చదును చేయడం, వరినాట్లు వేయడం తదితర పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. నడుము వంచి పార పనులు చేసే రైతులు, నెత్తిన వరునారు కట్టలు మోస్తూ చెమట ఓడ్చి పనులు చేసే వ్యవసాయ కూలీలు, చీరుకొంగు నడుముకు బిగించి జానపద గేయాలు పాడుకుంటూ వరినాట్లు వేసే మహిళలతో పల్లె ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. అయితే మండుటెండలో నేపథ్యంలో కూలీలు అనేక అవస్థలు పడుతున్నారు. మండలంలోని 24 పంచాయతీలు స్వర్ణముఖి నది తీర ప్రాంతంలోని వ్యవసాయ బోర్ల కింద ఈ ఏడాది 2750 హెక్టార్ల మేరకు వరి నాట్లు Beverages రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆర్ ఎన్ ఆర్, బి పి టి నారు మళ్ళు పూర్తి చేసుకుని వరి నాట్లు జోరుగా చేస్తున్నారు.

**భూసారంతో అధిక దిగుబడులు...**

ఆధునిక వ్యవసాయ విధానాల్లో భాగంగా రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారన్ని పెంపొందించుకోవడానికి రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏటా సాగుకు ముందు ఎక్కువ మంది రైతులు భూసార పరీక్షలు చేసుకొని పంటలు ఎంపిక, విత్తనాలు సేకరణలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిలుగులు, జనుము, పిల్లి పెసర తదితర పచ్చిరొట్ట విత్తనాలు ఎకరానికి 12 నుండి 14 కేజీలు చల్లుకుని సాగు చేశారు. అలాగే మరికొందరు రైతులు పశువుల వ్యర్థలు, బయో గ్యాస్ ప్లాంట్ నుండి విడుదలైన వ్యర్థాలని పొలాలకు చేర్చి భూసారం పెంపొందించుకుంటున్నారు. ఆధునిక వ్యవసాయ విధానంపై అవగాహన కలిగి సేద్యం చేసుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు సాగు పనులు జోరుగా చేస్తున్నారు.

**జోరుగా వరి నాట్లు.......**

మండలంలోని 24 పంచాయితీలలో 2750 హెక్టార్ల మేర వరిసాగు చేస్తుండడంతో శ్రీకాకుళం, విజయనగరం తదితర ప్రాంతాల నుండి వచ్చిన వలస కూలీలతో పాటు స్థానికులతో వరి నాట్లు జోరుగా వేస్తున్నారు. ఎక్కువ మంది రైతులు ఆర్ ఎన్ ఆర్, బి పి టి రకంతో పాటు ఈ ఏడాది అనేక రకాల వంగడాలను అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అటు దిగుబడును సక్రమంగా లేకపోవడంతో పాటు గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు ప్రస్తుతం రెండో పంట సాగు పనులు జోరుగా చేస్తున్నారు. పునబాక, చెంబెడు, పెళ్ళకూరు, రావులపాడు, చిల్లకూరు, జీలపాటూరు తదితర ప్రాంతాల్లో వ్యవసాయ బోర్ల కింద వరి నాట్లు మొదలుపెట్టారు.

# తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం

# పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పర్యటన వివరాలు

**ఐరాల ఏప్రిల్ 19 స్వర్ణ సాగరం**

ఐరాల నేడు ఆదివారం పూతలపట్టు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కార్యక్రమాలు ఉదయం 7:00 గంటలకు

పూతలపట్టు మండలం, పి.కొత్తకోట సమీపంలోని గురుకుల పాఠశాలలో, మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుగును.ఉదయం 9:00 గంటలకుఐరాల మండలం పాటూరు సంతగేటులో ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,

ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ మరియు 2 వేల మందికి అల్పాహారంఅదే సమయానికి ఉదయం 9:00 గంటలకు

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో,ముఖ్యమంత్రి పేరుతో అభిషేకం, ప్రత్యేక పూజలుకార్యక్రమాన్ని మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదనరావు నిర్వహించనున్నారు



.కాణిపాకం దేవస్థానంలోముఖ్యమంత్రి పేరుతో రేపు అంతా జరుగు అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసి ఐరాల జెడ్పిటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును. ఉదయం 10:30 గంటలకు తవణంపల్లె మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జెండా వద్దమండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుగును.ఉదయం 11 గంటలకుబంగారుపాళ్యం మండల కేంద్రంలోమండల అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు జరుగును.ఈ కార్యక్రమాలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ 7:00 కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు ఈ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ తెలియజేశారు .

# భూ రీసర్వేకు పులివెంద్ర గ్రామ రైతులు సహకరించాలి

## పైలెట్ ప్రాజెక్టుగా పులివెంద్ర గ్రామం ఎంపిక

## తడ తహసిల్దార్ ఎన్ శరత్ బాబు వెల్లడి

**స్వర్ణసాగరం, తడ**







తిరుపతి జిల్లా తడ మండలం కొండూరు పంచాయతీలోని పులివేంద్ర గ్రామ ప్రజలు భూ రీ సర్వేకు సహకరించాలని తాసిల్దార్ ఎన్ శరత్ బాబు తెలియజేశారు.

శనివారం పులివేంద్ర గ్రామంలో జరిగిన గ్రామ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా పులివెంద్ర గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, మీ భూమి కి మీ పేరు, ప్రతి భూమికి సరిహద్దులు, ప్రతి భూమికి రికార్డులు, ఈ రీ సర్వే ముఖ్య ఉద్దేశమని, నూతన విధానంలో భూ సర్వే ని చేపట్టడం జరుగుతుందని, రీ సర్వే చేపడుతున్న గ్రామాలలోని భూ యజమానులకు సర్వే జరుగుతేది సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారానే కాకుండా, ఎస్ఎంఎస్ ఫోన్ కాల్స్ ద్వారా, లేదా వాట్సాప్ సందేశం ద్వారా కూడా తెలియజేయడం జరుగుతుందని, ప్రతి గ్రామమును 200 నుండి 250 ఎకరాలకు ఒక బ్లాక్ గా విభజించి గ్రామ సర్వే రెవెన్యూ బృందముచే సర్వే చేస్తారని తెలిపారు.సర్వే రికార్డుల్లోని తేడాలను, రెవిన్యూ రికార్డు లోని తేడాలను, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, మరియు రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ చూసి అక్కడకక్కడే సవరణలకు ప్రతిపాదనలు పంపిస్తారని తాసిల్దార్ తెలిపారు. పై కార్యక్రమంలో సర్వేయర్ డిఇ, మండల సర్వేయర్ పెంచలయ్య, గ్రామ సర్వేయర్లు, వీఆర్వో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శెట్టిపల్లి మునిశేఖర్ పదవి విరమణ



**స్వర్ణసాగరం, నాయుడుపేట, ఏప్రిల్ 19**

పెళ్లకూరు మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శెట్టిపల్లి మునిశేఖర్ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారు లు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ వృత్తి లో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా పలువురు మండల విద్యాశాఖ అధికారులు కొనియాడారు. తాను చిన్నతనం నుంచి ఏదైనా పనిని సాధించేంతవరకు విశ్ర మించడని కొనియాడారు.ప్రధాన ఉపాధ్యాయులు ముని శేఖర్ దొరవారిసత్రం మండలం విద్యాశాఖ అధికారిగా కూడా పనిచేస్తున్నారని ఎక్కడ పని చేసిన తన వంతు కృషి నిబద్ధతగా ఉంటుందని పనిలో ఆలస్యం ఏనాటికి జరగదని అన్నారు.మరికొంతమంది ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకుండా చిన్నతనం నుంచి ఆటపాటల్లోనూ చదువులోనూ ఆయనకు సాటి మేటి లేరని తెలిపారు. సమకాలికుడు గా ఎన్నో కార్యక్రమాల్లో పాలుపంచుకొని ప్రతి ఒక్కరి మన మన్ననల్ని పొంది మానసిక,స్థైర్యం ధైర్యము కలిగినవాడని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ప్రతి ఒక్కరితో మంచిగా నడుచుకునే సౌశీల్యం కలిగిన వ్యక్తిగా పెరు పొందిన వ్యక్తి గా నిరూపించాడు.

# బోల్తా పడ్డ లారీ తప్పిన పెను ప్రమాదం



**వి కోట స్వర్ణ సాగరం ఏప్రిల్ 19:-**

చిత్తూరు జిల్లా వి కోట మండలం క్రిష్ణగిరి పలమనేరు జాతీయ రహదారి నందు కుమ్మరమడుగు క్రాస్ వద్ద అగ్గిపెట్టల లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది వివరాలకు వెళితే కుప్పం నుంచి పలమనేరు వెళుతున్న లారీ శుక్రవారం మధ్యాహ్నం నాలుగు గంటల ముప్పై నిమిషాల సమయంలో కొమ్మరమడుగు మలుపు వద్ద అదుపుతప్పి పాఠశాల కాంపౌండ్ కుగుద్ది బోల్తాపడడం జరిగింది. శుక్రవారం రోజు గుడ్ ఫ్రైడే సందర్భంగా పాఠశాల సెలవు ఉండటంతో పాఠశాల నందు పిల్లలు లేకపోవడం పెను ప్రమాదం తప్పిందని దీనినిఅదృష్టంగా భావించాలని స్థానికులు తెలిపారు. పాఠశాల నందు పిల్లలు ఉంటే కాంపౌండ్ కోలడంతోనష్టం తీవ్రంగా ఉండేదని తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ , క్లీనర్ కు గాయాలతో బయటపడ్డారు. గమనించిన స్థానికులు హుటాహుటిన 108 వాహనానికి ఫోన్ చేసి ఇద్దరిని వికోట గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స నిర్వహించారు.

# నల్ల చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం



**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి :**

శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలి దగ్గర అంబేద్కర్ విగ్రహానికి వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసిన వామపక్ష ప్రతిపక్ష పార్టీలు. దేశంలో ముస్లింలకు అన్యాయం చేసే వాక్స్ సవరణ చట్టాన్ని. నల్ల చట్టాన్ని రద్దు చేయాలి. ముస్లిం నాయకులు అంబేద్కర్ రాజ్యాన్ని గంగలో కలుపుతున్నారని దేశంలో ముస్లింలకు రక్షణ లేకుండా పోయే పరిస్థితి వస్తుందని ఇకనైనా దేశంలో ముస్లింలు దళితులు అంతా ఐక్యంగా నల్ల చట్టాల రద్దయి వరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ భాష. శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ ఖాన్ పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా గోరా. యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు లాలు. మైనార్టీ నాయకులు షేక్ అస్లాం. లాల్ బాషా. మీర్జాన్ సా. షేక్ జూమ్లేష. ఆరిఫ్. సునీల్. షర్మిల ఠాగూర్. నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామి వెంకటేశ్వర్లు. పసల కిష్టయ్య. సిపిఎం సిపిఐ నాయకులు. పుల్లయ్య గంధపు మని గురవయ్య గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ




**స్వర్ణసాగరం, వాకాడు:**

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలోని అన్ని సంఘాల పాస్టర్లు, నాయకులు అందరూ పాల్గున్నారు. శనివారం వాకాడు లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట, వా కాడు, చిట్టమూరు మండలాల పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ చైర్మన్ వేము దినకర్ బాబు పాల్గున్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమా నంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్ర మాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పాస్టర్లు, అన్ని సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఖరీఫ్ కార్యాచరణ సమావేశం

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**



ఇందుకూరుపేట డివిజన్ తోటపల్లి గూడూరు మండల సమాఖ్య ద్వారా ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక కన్వర్జేషన్ సమావేశం వ్యవసాయ శాఖ మరియు డి ఆర్ డి ఎ సమన్వయంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయా శాఖ అధికారులు సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు వి ఏ ఏ, వివో ఏ, వి ఓ బి అధికారుల ప్రాధాన్యతను వివరించారు ఈ సమావేశంలో ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు ఎంఏఓ శిరీష రాణి డిజిటల్ ఎంటి ప్రసాద్ తమ తమ సూచనలు అందజేశారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## "చంద్రబాబుతో 40 సంవత్సరాలరాజకీయ సుదీర్ఘ ప్రయాణం"



### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాగినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకన పాలెంలో ఎస్టీ కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన ముందస్తు వేడుకలు గిరిజనుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ను పొగడ్తల తో ముంచెత్తారు. ఆయన రాష్ట్రానికి ఒక రోల్ మోడల్ అని అదేవిధంగా హైటెక్ సిటీ నిర్మాతగా అమరావతి పోలవరం అభివృద్ధి ప్రదాతగా గుర్తింపు పొందాలని తెలిపారు

కాలనీలో మాస్ ఆక్వా కంపెనీ అధినేత రవి నాయుడు సహకారంతో కంపెనీ సీఈవో రావూరు సుధీర్ రెడ్డి ద్వారా 6 కాళ్ళ మండపం నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర సీనియర్ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు శ్రీ కుమార్ రెడ్డి మన్నెం జితేంద్ర వీరబోయిన గంగాధర్ స్థానిక నేతలు చిం తా సుమన్ సీతారామయ్య, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు చుక్కపల్లి మల్లికార్జున రావూరు సుధీర్ రెడ్డి మూలం రెడ్డి జితేందర్ రెడ్డి పి రామకృష్ణ వెంకటేశ్వర్లు శ్యామ్ సునీల్ టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 19:-**



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లిలోని జడ్పీ హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని హెచ్ ఈ కాం తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులుచే ప్రతిజ్ఞ చేయించారు. ఆమె మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని సూచించారు. విద్యార్థులు శుభ్రతను పాటించాలన్నారు. స్కూల్, హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడూరుపాడు లో విపిఆర్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు రూరల్ స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**



నెల్లూరు పార్లమెంట్ సభ్యులు. సౌమ్యులు దాత విశాల హృదయం కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు దువ్వూరు కళ్యాణ రెడ్డి సూచనల తోమండలంలోనిఊలమ్మఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ ద్వారా 100మంది రక్తదానం అందజేశారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ టిడిపి పార్టీ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు యూత్ లీడర్ దొడ్ల మల్లికార్జున చెన్నయ్య రామయ్య వీరయ్య సుబ్రహ్మణ్యం రామ్మోహన్ ప్రవీణ్ సుధీర్ కుడితిపాలెం యూత్ సభ్యులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నాయకుల కనుసన్నుల లోనే అధికారుల పనితీరు

### కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ

**స్వర్ణసాగారం డోర్నకల్ ఏప్రిల్ 19**

డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కను సన్నులలోనే అధికారులు పనిచేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ ఆరోపించారు. గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ హయాంలో లంచాలకు అలవాటు పడిన అధికారులు నేటికీ అదే పొగడలో ఉన్నారని ప్రజలకు సేవ చేసే పరిస్థితిలో లేరని పైసలు ఇవ్వందే పనులు జరగడంలేదన్నారు .ప్రతి ఆఫీసులో ఇలాగే ఉందని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమే సాక్షాత్తు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బహిరంగంగానే అధికారులను హెచ్చరించిన కూడా వారిలో మార్పు లేదని గ్రామ కార్యదర్శి స్థాయి నుంచి నియోజకవర్గ ముఖ్య అధికారులవరకు ఇదే తరహాలో ఉన్నారని తెలిపారు. ఇలాంటి అధికారులు డోర్నకల్ కు అవసరం లేదని తక్షణమే బదిలీపై వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ అధికారులే అవినీతిలో మునిగి ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు ఉన్న ఏ ఒక్క అధికారి కూడా డోర్నకల్ లో ఉండే అర్హత లేదని స్వచ్ఛందంగా డోర్నకల్ విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ,మాట కూడా లెక్క చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారంటే వారికి ఆ ధైర్యాన్ని బిఆర్ఎస్ నాయకులే ఇచ్చారని వారి వెనక కొంతమంది



అవినీతిపరులైన నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని డోర్నకల్ లో బీఆర్ఎస్ కు నూకలు లేవని వారిని నమ్ముకొని విచ్చలవిడిగా అధికారులు తప్పు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని సిఎం రేవంత్ రెడ్డి , నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించాల్సిన అధికారులు ప్రజలను ఇబ్బంది పెడితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే అక్కడే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు

**అవినీతి అధికారులను మందలించిన తప్పేనట బీఆర్ఎస్ పార్టీ నాయకులు వింత పోకడలు**

ఇటీవల ఓ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ప్రభుత్వ వనరులను వారి సొంత వ్యాపారంల భావిస్తూ అక్రమ వ్యాపారులకు వంత పలుకుతూ ఇసుక అక్రమ రవాణా ను ప్రోత్సహిస్తున్నారని అక్రమార్కులను ఆపాల్సిన అధికారులు బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కయి ఆకేరు నదిలో ఇసుక మొత్తం తోడేస్తున్నారని జిల్లా కలెక్టర్ సమక్షంలోని అధికారులు మందలిస్తే బి ఆర్ ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదు. పనిచేయని అధికారులు డోర్నకల్ నియోజకవర్గంలో ఉండొద్దని వారిని హెచ్చరిస్తే అది తప్పని అధికారులను అలా అనకూడదని అవినీతి బీఆర్ఎస్ నాయకులు ఆ అధికారుల తరపున వత్తాసు పలుకుతున్నారు. అవినీతి అధికారుల అండదండలతోనే ఇంకా ఆకేరు నదిలో ఇసుక అక్రమ రవాణా నల్లబెల్లం అమ్మకాలు, గంజాయి వ్యాపారాలు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తూ అధికారులకు అక్రమ సంపాదనలు అలవాటు చేసి ఆ అధికారుల ద్వారా లబ్ధి పొందుతు ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ నియోజకవర్గ సంపదన దోచుకుంటున్నారని ఎమ్మెల్యే అధికారులను మందలిస్తే అది తప్పని బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే అనడం ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ను ఓ మాట అన్న కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నారు.

# మాజీ మంత్రి వైసీపీ నేత రోజా దిష్టి బొమ్మ దగ్ధం





**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి**

తిరుపతిలో మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, వారి అబ్బాయిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని పెళ్లి మండపం సెంటర్ లో జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా రోజా దిష్టి బొమ్మకి చెప్పుల మాల వేసి, ప్యాకేజ్ అన్నందుకు రోజా దిష్టి బొమ్మ ని చెప్పు తో కొట్టి, దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. రోజా కబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటాఈ సందర్భంగా మాట్లాడుతూ రోజా కి నగిరి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా బుద్ధి రాలేదని, నోటికి వచ్చినట్టు పవన్ కళ్యాణ్ గురించి పదే పదే వాగడం సరికాదని హెచ్చరించారు. రోజాని ప్రజలు మరిచిపోయారని, ఎలాగైనా లైమ్ లైట్ లో ఉండడానికి ప్రయత్నిస్తూ ఇలాంటి చిల్లర మాటలు పవన్ కళ్యాణ్ ఉద్దేశించి చేస్తుందని మండి పడ్డారు. ఎంత ప్యాకేజ్ తీసుకుని పవన్ కళ్యాణ్ గురించి చిల్లర మాటలు మాట్లాడుతున్నావని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నానని, మరొక్క సారి పవన్ కళ్యాణ్ పైన నిరాధార ఆరోపణలు చేసి, చిల్లర గా మాట్లాడితే నగిరి లో రోజా ఇంటి ని ముట్టడించి అక్కడే బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, నాయకులు కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్న తోటి నాగరాజు, చంద్ర శేఖర్ రావు, లక్ష్మి, రాజ్య లక్ష్మి , నితీష్, వెంకట రమణ యాదవ్ , లక్ష్మణ్ యాదవ్, శీను , వినోద్ , లక్ష్మణ్ , మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం

**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి**



శ్రీకాళహస్తి శనివారం ఎన్టీఆర్ పార్కు నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పార్కు పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థములను, చెత్తను ఊడ్చి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, మునిసిపాలిటీ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

## భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 19**

గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ మెమో 12 14 జీవోను జారీ చేసింది గత వైసిపి ప్రభుత్వం చేసిన ఘనకార్యం ఫలితంగా సంక్షేమ పథకాలు ఆగిపోయినాయి నాటి నుండి నేటి వరకు ఒక్క కార్మికుడు కూడా సంక్షేమ పథకాల అమలు నోచుకోలేదు మేము అధికారంలోకి వస్తే వెంటనే భవన్ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు పత్రిక విలేకరుల సాక్షిగా హామీలు ఇచ్చి తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారు కూటమి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తిగా వస్తున్న నేటికీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునర్ధరించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అన్నం పుట్టయ్య ఆధ్వర్యంలో నరుకూరు సెంటర్ లో భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని గతంలో శాంక్షన్ చేసి పెండింగ్లో ఉన్న క్లైమ్లకు వెంటనే నిధులు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్నా భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోర్సును రద్దు చేయాలని అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహ నిర్మాణాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడీతో కూడిన లోన్ ఇవ్వాలని ఇతర రాష్ట్రాలలో అమలవుతున్నట్లు గా భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్పు ఇవ్వాలని నిర్మాణాలతో ఉపయోగించే వస్తువులపై జిఎస్టి తగ్గించాలని కార్మికుల కోసం వేచి ఉండే అడ్డాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణీ గోపి భాష ఎల్లి గోపి అవుననిర్మాణ మేస్త్రిలుఎస్.కె బాబు తాత వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తడి చెత్త పొడి చెత్త తో పంచాయతీలకు ఆదాయ ఉత్పత్తి పెంచుదాం ఎమ్మెల్యే డాక్టర్ కలిగిరి మురళి

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి అన్నారు పూతలపట్టులో పక్కాల గుట్ట స్వచ్ఛతాహి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం సీఎం చంద్రబాబు నాయుడు వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మాట్లాడుతూ"స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుం టున్నామన్నారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే





చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ అవుతుందన్నారు పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై స్వచ్ఛ తాహి కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేశారు పూతలపట్టు బజారు వీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో పొడి చెత్త తడి చెత్త వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసి నందు చేర్చి వాటిద్వారా ఆదాయ ఉత్పత్తి పెంపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల సిఐ కృష్ణమోహన్ ఈవోపీఆర్ డి శ్రీనివాసులు మండల స్థానిక సర్పంచ్ మాశిలమని మండల వ్యవసాయ అధికారి మధురవాణి ఉపాధ్యాయులు ఎంపీడీవో కార్యాలయం సిబ్బందులు తెలుగుదేశం కన్వీనర్ దొరబాబు చౌదరి చంద్రమౌళి గుంటూరు మురళి పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో ఎమ్మెల్యే



**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సహకారం అవుతుందని,చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్



**స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-19**

ఈరోజు అనగా శనివారం 19/04/2025 చిత్తూరు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ తవనంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా తవణంపల్లి పరిధిలో జిల్లాలోనే అధికంగా జనవరి 2025 నుండి ఏప్రిల్-2025 వరకు 9 డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందని అవి ఎందుకు నమోదయ్యె అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, అలాగే ఫ్రైడే -డ్రైడే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తద్వారా దోమల లార్వాలను అరికడితే గాని డెంగ్యూ కేసులను తగ్గించే అవకాశం ఉండదని వివరించారు. ఇండోర్ స్పేస్ స్ప్రే, యాంటీ లార్వే ఆపరేషన్ అండ్ ఫాగ్గింగ్ చేయించడానికి మందులను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కేశవ నారాయణ, అసిస్టెంట్ మలేరియా అధికారి ఇన్చార్జ్ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్స్ నారాయణ, రాజశేఖర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, హరి, నిర్మలమ్మ, రెడ్డమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుసా నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 19**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధుడు, బలహీన బడుగు వర్గాల ఆశాజ్యోతి , ఉద్యమాల అగ్ని కణిక, కీ"శే" డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా బంగారు పాళ్యం ఈడిగ గౌడ్ సంఘం కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బుసా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సర్ధార్ గౌతు లచ్చన్న పారిశ్రామిక కల్లు గీత సహకార సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవనాభివృద్ధికి దోహదం చేసి గీత కార్మికుల ఆరాధ్యదైవం అయ్యారని,జి.ఓ.16 ద్వారా గీత కులాల ఐక్యతకు పాటు బడిన మహోన్నత వ్యక్తి గౌతులచ్చన్న స్పూర్తి ఆశయం సిద్ధాంతాల మేరకు మన కూటమి ప్రభుత్వం రథసారధి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కల్లు గీత కులాల కు మద్యం షాపులు 10 % శాతం రిజర్వేషన్ కల్పించి గీత కులాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని1952 వ సంవత్సరంలో రాజాజీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే బడుగు బలహీన వర్గాలకు తోడుగా నిలిచారు. అప్పట్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత గౌడ్ ల చిన్నదని మరొకసారి బుస్సా నాగరాజు గౌడ్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు మహేంద్ర గౌడ్,నీరజాక్షులుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా జనార్ధన్ గౌడ్, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్,గౌడ్ సంఘం నాయకులు కె.బాలాజీగౌడ్,బి.గోపిగౌడ్,బి.నాగయ్య గౌడ్,ఎ.హరిగౌడ్,వి.లోకనాదంగౌడ్,తుంబ గురుస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వెస్ట్ పై స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు

**రేణిగుంట, స్వర్ణసాగరం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్ఘాటించిన స్వర్ణ ఆంధ్ర పథకం కింద ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ ఆంధ్ర డే"గా పాటించబడుతోంది. 2025 ఏప్రిల్ 19న నిర్వహించనున్న స్వచ్ ఆంధ్ర డే థీమ్ - "ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన"ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 మరియు బ్యాటరీ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 పై అవగాహన కల్పించే కార్యక్రమం అమర రాజా ఎనర్జీ మొబిలిటీ లిమిటెడ్, కరకంబాడి నందు ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆహ్వానిత సంస్థగాఆధ్వర్యంలో జరిగింది. దీని ఉద్దేశం ఎలక్ట్రానిక్ మరియు బ్యాటరీ వ్యర్థాలను బాధ్యతాయుతంగా డంప్ చేయడం, పునఃప్రకరణ చేయడం ద్వారా పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడమే.ఈ కార్యక్రమాన్ని నరపురెడ్డి మౌర్య,కమిషనర్ - తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నుండి మురళి రాజశేఖర్ అమర రాజానరసింహులు నాయుడు మరియు తిరుపతి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల సంఘటిత బాధ్యతను ప్రతిబింబించింది. నరపురెడ్డి మౌర్య, కమిషనర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మాట్లాడుతూ, పరిశ్రమలలో నిర్వహించే ఈ-వేస్ట్ నిర్వహణ పద్ధతులు గృహస్థాయిలోని ఈ-వేస్ట్ సేకరణ కంటే మెరుగ్గా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ గృహస్థాయిలో ఈ-వేస్ట్ నిర్వహణను మెరుగుపర్చేందుకు కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ చర్యల్లో అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ సహకారాన్ని కోరారు. అదేవిధంగా, అమరరాజా సంస్థ చేపట్టిన ఎమిషన్స్ నెట్ జీరో లక్ష్య సాధనకు సంబంధించిన కృషిని ఆమె ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు కంపెనీ కట్టుబాటును ఆమె గుర్తించి అభినందించారు. మురళి సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఈ-వెస్ట్ నిర్వాహనం తీవ్రతను వివరించగా, ఇది పర్యావరణంపై కలిగించే దుష్పరిణామాలను వివరంగా తెలియజేశారు.నరసింహులు నాయుడు , చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్, ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం ఉత్తమ విధానాలపై మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న స్థిరత్వ (సస్టైనబిలిటీ) చర్యలను వివరించారు. ప్రత్యేకంగా 2050 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన దృష్టి సారించారు.ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ప్రారంభమైన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" పథకం యొక్క "ఇ-చెక్ థీమ్ క్రింద నిర్వహించబడింది. దీని ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలో పర్యావరణ నిబంధనల అమలును బలపరచడమే. ఈ సందర్భంలో డెమోస్, అవగాహన సెషన్లు మరియు పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిగాయి, తద్వారా స్థిరమైన వ్యర్థ నిర్వహణ పద్ధతులు ప్రోత్సహించబడ్డాయి.అమర రాజా ఎనర్జీ % మొబిలిటీ లిమిటెడ్, జాతీయ మరియు రాష్ట్ర స్థాయిల వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలతో అనుసంధానమవుతూ కార్పొరేట్ పర్యావరణ బాధ్యతకు ఆదర్శంగా నిలుస్తోంది.



# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 19**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్, సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారపేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.



భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు

భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు.సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా, సెక్షన్ 4, సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు.గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్?ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ సానిటరీ ఇన్స్పెక్టర్ మెప్మా అధికారి కే రఘు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమతి గుడ్ హెల్ప్ సంస్థ డైరెక్టర్ రమేష్ బాబు ఆరోగ్యం సిబ్బంది మెప్మా సిబ్బంది మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండు

## మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**



తిరుమల గోశాలలో గోవుల మృతి చెందలేదని టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని మడకశిర వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాక్షాత్తు టీటీడీ చైర్మన్ 191 గోవులు మృతి చెందినట్లు ప్రకటించారని పేర్కొన్నారు. పచ్చ మీడియాలో కూడా ఈ వార్త వచ్చిందన్నారు. ఈ విషయం టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజుకు తెలియకపోవడం దురదృష్టకరమని తెలిపారు. గోషాలలో గోవులు మృతి చెందినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ పదవులకు రాజీనామా చేస్తానని సవాల్ విసిరావని ఆ శవాలను తాను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గోవులు మృతి చెందిన విషయాన్ని తాను నిరూపిస్తానని స్పష్టం చేశారు. పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో జరగరాని ఘటనలు జరుగుతున్నాయన్నారు. భక్తుల మనోభావాలను పాలకులు దెబ్బతిస్తున్నారని విమర్శించారు. వెంటనే తిరుమల పవిత్రతను కాపాడడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గం లో నలుగురు రాష్ట్ర మంత్రులు శుక్రవారం ఒకేసారి పర్యటించిన మడకశిర ప్రాంతానికి ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు.ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు తన ఉనికిని కాపాడుకోవడానికె మంత్రులను రప్పించారన్నారు. మంత్రుల పర్యటన ప్రజలకు ఉపయోగపడకపోయినా ఎమ్మెల్యేకి మాత్రం బాగా ఉపయోగపడుతుందని ఎదవ చేశారు.

# ఉత్తమ సేవలతోనే మంచి గుర్తింపు





**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 19.**

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య పేర్కొన్నారు. పెళ్లకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టిపల్లి మునిశేఖర్ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు మండలాల విద్యాశాఖ అధికారులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మునిశేఖర్ వృత్తిలో నిబద్ధత కలిగిన వ్యక్తిగా పలువురు మండల విద్యాశాఖ అధికారులు కొనియాడారు. తాను చిన్నతనం నుంచి ఏదైనా పనిని సాధించేంత వరకు విశ్రమించడని వివరించారు. మునిశేఖర్ దొరవారిసత్రం మండలం విద్యాశాఖ అధికారిగా కూడా పనిచేస్తున్నారని ఎక్కడ పని చేసిన తన వంతు కృషి నిబద్ధతగా ఉంటుందని పనిలో ఆలస్యం ఏనాటికి జరగదని అన్నారు. మరి కొంతమంది ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకుండా చిన్నతనం నుంచి ఆటపాటల్లోనూ చదువులోనూ ఆయనకు సాటి లేరని తెలిపారు. సమకాలికుడుగా ఎన్నో కార్యక్రమాల్లో పాలుపంచుకొని ప్రతి ఒక్కరి మన్నల్ని పొంది ,మానసిక కలిగినవాడని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తూ ప్రతి ఒక్కరితో మంచిగా నడుచుకునే సౌశీల్యం కలిగిన వ్యక్తిగా వినయ విధేయతలతో రాణించేటువంటి వ్యక్తిగా ఎంతో గుర్తింపును పొందాడని కొనియాడారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలను అభివృద్ధి పదంలో నడిపించినటువంటి ఏకైక వ్యక్తిగా కొని యాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు తల్లిదండ్రులు స్నేహితులు పదవి విరమణ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రతి ఒక్కరూ ముని శేఖర్ పదవి వివరణ అనంతరం ఆయురారోగ్యాలతో తన విశ్రాంతి సమయాన్ని గడపాలని అభినందిస్తూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శంకరయ్య, మునిరత్నం, శ్రీనివాసులు, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి నల్ల మాకు శ్రీనివాసులు, రిటైర్డ్ లెక్చర్ వెంకటేశ్వర్లు,లాయర్ గంగా ప్రసాద్ , ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ముత్తు స్వామి, శ్రీనివాసులు, దొరస్వామి, డి కవిత, పలువురు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రభాదేవి సిఆర్పి చెంగయ్య, రికార్డ్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా చంద్రన్న ప్రభుత్వం

**స్వర్ణసాగరం, వరదయ్యపాలెం, ఏప్రిల్ 19**

బుచ్చినాయుడు కండ్రిగ లో ఆందోళన కారుల దీక్ష విరమింపజేశిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే హామీ వరదయ్యపాలెం లో ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రెండు మండలాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా నారా చంద్రబాబు నాయుడు ,ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలలో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడం తో పాటు 39 రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదిమూలం చొరవ చూపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు బుచ్చి నాయుడు కండ్రిగ తహశీల్దారు కార్యాలయం వద్ద కనవనంబేడు లో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని తమకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ గత 39 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న వారిని ఎమ్మెల్యే పరామర్శించారు.ఆందోళనకారుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే వెంటనే తహశీల్దారు శ్రీదేవి తో చర్చించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా పక్కా ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే హామీ తో





సంతృప్తి చెందిన ఆందోళనకారులు తమ దీక్ష విరమణకు అంగీకరించారు. వెంటనే వారికి మజ్జి అందించి దీక్షను విరమింప జేశారు.అంతకు ముందు ఉదయం 10 గంటలకు వరదయ్యపాలెంలోని నైస్ స్కూల్ వద్ద స్విమ్స్ వైద్యుల వారిచే నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ నుండి వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్ వద్దకు ఎమ్మెల్యే చేరుకొని సత్యవేడు నుండి (వయా సంత వేలూరు) సూళ్లూరుపేట వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించడంతో పాటు బస్సు ఎక్కి తొలి టికెట్టు కొని కొంత దూరం ప్రయాణించి అందరినీ ఉత్సాహ పరిచారు.తదుపరి ప్రభుత్వం మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ర్యాలీలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం వరదయ్యపాలెం మండలం నెల్లాటూరు లో జరిగే ఆలయ మహాకుంభాభిషేకంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాన్ని విమర్శించడానికి మంత్రులు వచ్చారా?

## వైయస్ఆర్సిపి అధికార ప్రతినిధి, మాజీ ఏడీసీసీ బ్యాంకు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద రంగా రెడ్డి

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, సవితమ్మ మరియు సత్య కుమార్ యాదవ్ మడకశిర నియోజకవర్గ పర్యటన లో ప్రజా సమస్యలు గురించి ప్రస్తావించకుండా కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని నిందించడానికి పరిమితమైంది అని వైయస్సార్ సిపి అధికార ప్రతినిధి, ఏ .డి. సి. సి .బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగా రెడ్డి విమర్శించారు. టీటీడీ గోశాలలో ఆవులు మృతి చెందిన విషయం టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు, మాజీ తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి బయట పెట్టిన తర్వాత ముఖ్యమంత్రి నుండి టీటీడీ బోర్డు అధ్యక్షులు, సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంగా అభివర్ణిస్తూ వాస్తవాలు దాచి పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. టిటిడి ఉన్నతి అధికారి అయిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గోశాల మేనేజర్ గోవులు చనిపోయినట్లు ధ్రువీకరిస్తూ వివరాలు వెల్లడించడంతో వాస్తవ విషయాలు సమాజానికి తెలియ వచ్చింది. ఈ విషయంలో రాజీనామా సవాళ్లు విసిరిన వారు మరియు బహిరంగ చర్చకు సవాల్ విసిరి తిరుపతికి రాకుండా పనులు స్విచ్ ఆఫ్ చేసుకున్న విషయం పోలీసుల ద్వారా ఏ విధంగా అడ్డుకున్నది సామాజిక మాధ్యమాల్లో బహిర్గతమైన మళ్లీమళ్లీ ఆ విషయం మంత్రులు. బుకాయించడం విచారకరం. వాస్తవాలు బహిర్గతమైన తరువాత ఆ విషయమై సమీక్షించి పారదర్శకంగా వైఫల్యాలను అరికట్టి గోవుల సంరక్షణకు తీసుకువలసిన చర్యలు గురించి కాకుండా ప్రతిపక్ష వైయస్సార్సీపి పార్టీని ఆ నాయకులను విమర్శించడానికి కాలం వెళ్లబుచ్చడం విచారకరం. ఇలాంటి అంశాలను పరిష్కార దిశగా కాకుండా పదేపదే తప్పుడు అంశాలతో ఎదురుదాడి దిగడం ద్వారా ఎన్నికల కోసం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల తో పాటు పలు హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఆ విషయాన్ని నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నించడం శోచనీయం అని ఆయన పేర్కొన్నారు.



రెవిన్యూ మంత్రి మదనపల్లి లో జరిగిన అగ్ని ప్రమాదం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సంబంధించిన భూముల్లో విషయమై విచారణ చేస్తున్నామని పాత విషయాలనే వల్లే వేస్తున్నారు. ఈ విషయాల్లో ఇప్పటికే కొండను తవ్వి ఎలుకను కూడా పట్టు కోలేక పోయిన విషయం ప్రజలకు తెలిసిందే అని అన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన భూములు 22 ఏ నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు విముక్తి కలిగిస్తే, ఇందులో కేవలం వైఎస్ఆర్ సీపీకి చెందిన ప్రముఖులు ముఖ్యంగా పూర్వ చిత్తూరు జిల్లా పరిధిలో భూములు కాజేశారని ఆరోపిస్తూ రాష్ట్రవ్యాప్త విచారణకు కూటమి ప్రభుత్వం చేపట్టితే అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగిన జిల్లాల లో ఆ జిల్లా లేకపోవడం బహిర్గతమైంది. రాష్ట్రంలో అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగిన పది మండలాల్లో కూడా ఆ ప్రాంతాలు లేకపోవడం మడకశిర నియోజకవర్గం లోని అమరాపురం వంటి మారుమూల మండలాలు ఉన్నాయని విషయాన్ని ప్రభుత్వ అధికారులు వెల్లడించడం దీన్నిబట్టే గత ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల పేద సామాన్య రైతులపై లబ్ధి జరిగిందనే విషయాన్ని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసింది అనే విషయాన్ని మంత్రిగారు గమనించాలి అని ఆయన పేర్కొన్నారు. మంత్రులు గత ప్రభుత్వ హయాంలో జరిగిన సబ్ స్టేషన్ ప్రారంభించి వాటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగినట్లు ప్రజలకు భ్రమ కల్పించాలని ప్రయత్నించారని విమర్శించారు.

కరువు విషాయాన్నే మరిచారు/...ఎడారి జిల్లా అయిన శ్రీ సత్య సాయి జిల్లా కు కరువు మండలాలు ప్రకటించిన జాబితాలో కేవలం ఒక్క మండలమే ఉంది. రెవిన్యూ మంత్రి పర్యటనలో ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు పలువురు హాజరైనారు ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకోవచ్చు కరువు ప్రాంతాలుగా ప్రకటించి ప్రజలను రైతాంగాన్ని ఆదుకునే చర్యలేవి తీసుకున్నట్లు ఈ పర్యటనలో కనిపించలేదు. ఈ ప్రాంతంలో కరువు తాండవిస్తుందని తెలియజేయడానికి అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు మడకశిర నియోజకవర్గం లో దాదాపు 100 గ్రామాల్లో త్రాగునీటి కోసం బోర్లు వేసామని ప్రకటించడాన్ని బట్టి నియోజకవర్గంలో కరువు తీవ్రతకు నిదర్శనంగా పేర్కొనవచ్చని అన్నారు. ఎడారి జిల్లా లోని హిందూపురం పార్లమెంట్ పరిధిలో హంద్రీ నీవా ప్రాజెక్ట్ కాలువలు వెడల్పు చేయకుండా లైనింగ్ వేయడం వలన తమ సాగునీటి అవసరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ చర్యవల్ల తమ భవిష్యత్తు రత్నార్థకమవుతుందని తీవ్ర ఆందోళన చెందుతుంటే జిల్లా ఇన్చార్జ్ మంత్రి అయిన రెవెన్యూ మంత్రి అనగానే సత్య ప్రసాద్ ద్వారా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ఈ పర్యటనలో హాజరైన ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తారని ఎంతో ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిల్చారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక ఇంటర్వ్యూలో అనంతపురం జిల్లా అనంతపురం పార్లమెంట్ పరిధిలో లైనింగ్ వేయకుండా 90 రోజుల్లోనే వెడల్పు చేస్తామని అదే సందర్భంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో మాత్రం లైనింగ్ వేస్తామని ప్రకటించడం హిందూపురం పార్లమెంట్ లోని ప్రజా అవసరాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్పష్టమవుతున్న విషయం లో ఈ ప్రాంతం ప్రజలు ఆందోళన చెందుతుంటే ఈ విషయమే అధికార పార్టీ వారు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు.

# ఈస్టర్ శుభాకాంక్షలు



## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 19**

ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరులందరికి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా అందరికీ ఆనందం, శాంతి మరియు ప్రేమ లభించాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈస్టర్ అనేది యేసు క్రీస్తు పునరుత్థానం యొక్క గుర్తని ఇది మనందరికీ కొత్త ఆశ మరియు విశ్వాసం నింపుతుందని అన్నారు.ఈస్టర్ మనకు ప్రేమ మరియు శాంతి యొక్క సందేశాన్ని ఇస్తుందని ఈ సందేశాన్ని మనం అందరితో పంచుకోవాలని కోరారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 19**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద శనివారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా,సర్పంచ్ పద్మావతి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు

# శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న హీరోయిన్ సమంత



**స్వర్ణసాగరం శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై తెలుగు సినిమా హీరోయిన్ సమంత విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తి ఆలయ అధికారులు స్వాగతం పలికారు . శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలుగు చలనచిత్ర హీరోయిన్ నిర్మాత సమంత నిర్మాతగా మారి తొలి సినిమా ట్రాలల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించిన తొలి సినిమా శుభం సినిమా సక్సెస్ అవ్వాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక రాహు కేతు పూజ చేయించుకుని అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు . ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మాలిక్ ,ఏ.పీ.ఆర్.ఓ రవి , ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరంగరాజపురంలో .. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర విజయవంతం



**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (19)**

మండలంలోని గ్రామ గ్రామాన పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా నెలవాయి పంచాయతీ కార్యాలయం కార్యదర్శి స్వాతి ఆధ్వర్యంలో స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సహకారం అవుతుందని,చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వంటి మెరుగైన కంటి వైద్యం ఇకపై పేట ప్రజలకు



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట 19 ఏప్రిల్ :

రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 23 బ్రాంచ్ లతో ప్రజల మన్ననలు పొందుతున్న అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ సూళ్లూరుపేట కేంద్రంగా ప్రపంచ స్థాయి కంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు శుభవార్త అని తెలిపారు.ఆరోగ్య సేవలో ఇది ఒక పెద్ద ముందడుగుని తెలిపారు.సూళ్లూరుపేటలో ప్రపంచ స్థాయి కంటి వైద్య బ్రాంచ్ అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ నూతన బ్రాంచ్ ప్రారంభించారు.సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ మోదుగుల పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.హాస్పిటల్ ప్రారంభం నాటి నుండి రెండు నెలల వరకు ఉచిత ఓపిలతో వైద్యం అందించబడుతుంది,అలాగే ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించబడుతుందని తెలియజేశారు.అమెరికన్ టెక్నాలజీతో నడిచే ఈ హాస్పిటల్ అత్యాధునిక వైద్య పరికరాలతో ఖరీదైన కార్పొరేట్ వైద్య సేవలను సాధారణ పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులోకి తీసుకొచ్చాం,ఇకపై మెరుగైన వైద్యం కోసం వాణిజ్య నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రుల చుట్టూ తిరగనవసరం లేదంటూ వ్యాఖ్యానించారు.ఈ అవకాశాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు కోరారు.అమెరికన్ ఐ హాస్పిటల్ ప్రత్యేకత మెరుగైన కంటి శాస్త్ర చికిత్సలు ఆపరేషన్లు వంటి ఖరీదైన వైద్యం వాణిజ్య నగరాల్లో కార్పొరేట్ ఆసుపత్రులలో మాత్రమే లభించే అనుభవజ్ఞులైన వైద్యులచే కంటి వైద్యం శస్త్ర చికిత్సలు ఇకపై సూళ్లూరుపేట పట్టణంలోనే అందించబడుతుంది పేర్కొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 19 :

సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన తహసిల్దార్ సుంకర వెంకట నరసింహరావు, తన సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణం మొత్తం శుభ్రపరిచారు ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటిని మనం ఎలా అయితే పరిశుభ్రపరచుకుంటాము అలాగే మన ఊరు మన పట్టణం మనం పరిశుద్ధంగా ఉంచుకుందాం ఎక్కడపడితే అక్కడ చెత్తను వేసి అపరిశుభ్రంగా ఉంచడంతో వ్యాధులు ప్రబలి అనారోగ్యాల బారిన పడేది ప్రజలేనని తెలిపారు.ఇకపై పట్టణంలోవున్న వ్యాపారస్తులు మరియు ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**- బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి చంద్రశేఖర్**

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 19

అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవా అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి చంద్రశేఖర్ జీ, మాజీ ఎంపీ సీతారాం నాయక్ విచ్చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,సామాజిక న్యాయం,సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు కుల వివక్షతను ఎదుర్కొనే దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసి వెలివాడల నుంచి దేశానికే రాజ్యాంగాన్ని గొప్ప దార్శనికుడని కొనియాడారు.నేటితరం వారి స్ఫూర్తి,త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు,వై.వి రావు,మండల అధ్యక్షుడు గణేష్, లకన్ వ్యాష్, రహిమన్ కాపరబోయిన సత్యనారాయణ, గుండగాని భరత్ తదితరులు ఉన్నారు.

# బంగారుపాళ్యం మండలం లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమం లో పాల్గొన్న చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యావరణ పరిరక్షణకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమనిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం ప్రధాన అంశంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన వార్డు పరిధిలో కార్యక్రమాల నిర్వహణ చేపట్టారుఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు గ్రామపంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గ్రీన్ అంబాసిడర్లు లతో ముఖాముఖి జరిగింది.గ్రీన్ అంబాసిడర్లు జీతాల పెంపు,ఇన్సూరెన్స్ విషయమై కలెక్టర్ కు విన్నవించగా ఏప్రిల్ 2025 నుండి 15 ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.6,000,గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి రూ.4,000 మొత్తం రూ.10,000 గా చెల్లించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ద్వారా తయారయ్యే వర్మీ కంపోస్ట్ ను విక్రయించడం జరుగు తున్నదని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు కలెక్టర్ గారికి వివరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలని, ఇన్సూ రెన్స్ విషయంలో గ్రీన్ అంబాసిదర్ల అందరితో పంచాయి తీ సెక్రెటరీ చర్చించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతినెలా శుభ్రం చేయాలి సూచించారు అలాగే సురక్షిత మైన తాగునీటిని ప్రజలకు అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీరు కలుషితం ద్వారా ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.33వేలతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను కలెక్టర్ పరిశీలించివేసవి కాలంలో పశువులకు దాహార్తి తీర్చేలా నూతనంగా నిర్మించిన నీటి తోటల్లో నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రం ను పరిశీలించిన కలెక్టర్బంగారు పాలెం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల పరిధి లో ఈ-వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు,హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియోలు, మొబైల్ ఫోన్ లు వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహి ంచడం ద్వారా రీసైక్లింగ్ చేసేందుకు ఏర్పాటుచేసిన కలెక్షన్స్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారుఈ-వ్యర్థాల సేకరణ కేంద్రం ఈ నెల 19 వ తేదీ నుండి మే మూడో శనివారం వరకు ఉ.10 గంటల నుంచి సా. 5 గంటల వరకు సిబ్బంది సేకరణ కేంద్రం నందు విధులు నిర్వర్తించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి కలెక్టర్ కి వివరించారు.బంగారుపాళ్యం మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బంగారు పాల్యం మండల కేంద్రంలో బజారు వీధిలో ముత్యాలమ్మ ఆలయంను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు.బంగారుపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బంగారు పాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారుఅనంతరం జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో సమావేశమై మాట్లాడుతూ...ఆరోగ్య సేవల నిమిత్తం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చే పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు అందించాలని,విధుల పట్ల బాధ్యతగా ఉండాలని,డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని,పేషెంట్లకు డాక్టర్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. పేషెంట్లకు అవసరమైన అత్యవసర మందులను కొనుగోలు చేయాలని ఆదేశించారు ప్రతిరోజు సామాజిక ఆరోగ్య కేంద్రం నకు 250 నుండి 300 దాకా ఓపి కేసులు రావడం జరుగుతాయని దయాలసిస్ కేంద్రం నకు కూడా చుట్టు పక్కల ప్రాంతాల దయాలసిస్ పేషెంట్లు రావడం జరుగు తుందని హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శిరీష కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు రాజేంద్రప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్, మాజీ జెడ్పీ చైర్మన్ కుమార రాజా, సర్పంచ్ పద్మావతి కృష్ణమూర్తి, బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కామరాజు ఇతర సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు





## ఈ-వెస్ట్ పై స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్ఘాటించిన స్వర్ణ ఆంధ్ర పథకం కింద ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ ఆంధ్ర డే గా పాటించబడుతోంది. 2025 ఏప్రిల్ 19న నిర్వహించనున్న స్వచ్ ఆంధ్ర డే థీమ్ %-% ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహనఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 మరియు బ్యాటరీ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 పై అవగాహన కల్పించే కార్యక్రమం అమర రాజా ఎనర్జీ మరియు మొబిలిటీ లిమిటెడ్, కరకంబాడి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆహ్వానిత సంస్థగా ఏ పీపీ సీ బీ ఆధ్వర్యంలో జరిగింది. దీని ఉద్దేశం ఎలక్ట్రానిక్ మరియు బ్యాటరీ వ్యర్థాలను బాధ్యతాయుతంగా డంప్ చేయడం, పునఃప్రకరణ చేయడం ద్వారా పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడమే.ఈ కార్యక్రమాన్ని నరపురెడ్డి మౌర్య, ఐ ఏ ఎస్ కమిషనర్ %-% తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ పీపీ సీ బీ నుండి ఎస్ ఎస్ ఎస్ మురళి (ఎస్ ఈ), రాజశేఖర్ (ఈ ఈ), అమర రాజా సంస్థ సీ ఓ ఓ సి. నరసింహులు నాయుడు మరియు తిరుపతి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల సంఘటిత బాధ్యతను ప్రతిబింబించింది. నరపురెడ్డి మౌర్య, ఐ ఏ ఎస్ కమిషనర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మాట్లాడుతూ, పరిశ్రమలలో నిర్వహించే ఈ-వేస్ట్ నిర్వహణ పద్ధతులు గృహస్థాయిలోని ఈ-వేస్ట్ సేకరణ కంటే మెరుగ్గా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ గృహస్థాయిలో ఈ-వేస్ట్ నిర్వహణను మెరుగుపర్చేందుకు కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ చర్యల్లో అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ సహకారాన్ని కోరారు. అదేవిధంగా, అమరరాజా సంస్థ చేపట్టిన జీ హెచ్ జీ ఎమిషన్స్ నెట్ జీరో లక్ష్య సాధనకు సంబంధించిన కృషిని ఆమె ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు కంపెనీ కట్టుబాటును ఆమె గుర్తించి అభినందించారు. ఎస్.ఎస్.ఎస్. మురళి, సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ( ఏ పీపీ సీ బీ), ఈ-వెస్ట్ నిర్వాహనం తీవ్రతను వివరించగా, ఇది పర్యావరణంపై కలిగించే దుష్పరిణామాలను వివరంగా తెలియజేశారు. సి. నరసింహులు నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్, ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం (హెచ్ ఎస్ ఈ) ఉత్తమ విధానాలపై మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న స్థిరత్వ (సస్టైనబిలిటీ) చర్యలను వివరించారు. ప్రత్యేకంగా 2050 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన దృష్టి సారించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రారంభమైన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పథకం యొక్క ఈ-చెక్ థీమ్ క్రింద నిర్వహించబడింది. దీని ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలో పర్యావరణ నిబంధనల అమలును బలపరచడమే. ఈ సందర్భంలో డెమోస్, అవగాహన సెషన్లు మరియు పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిగాయి, తద్వారా స్థిరమైన వ్యర్థ నిర్వహణ పద్ధతులు ప్రోత్సహించబడ్డాయి. అమర రాజా ఎనర్జీ మరియు మొబిలిటీ లిమిటెడ్, జాతీయ మరియు రాష్ట్ర స్థాయిల వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలతో అనుసంధానమవుతూ కార్పొరేట్ పర్యావరణ బాధ్యతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# పట్టణంలో ఈ వేస్టేజ్ సేకరణ

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 19 :




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకాముగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట పురపాలక సంఘము పరిధిలో శనివారం ప్రత్యేక టీం అయినటువంటి ఈ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగింది.అందులో భాగముగా ఇంటింటి నుండి పారిశుధ్య కార్మికుల ద్వారా యి-వెస్ట్ సేకరించడమైనది.వార్డు సచివాలయ సిబ్బంది, ఆర్.పి.లు, ఎస్.జి.హెచ్ మెంబర్స్ ద్వారా నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగినది.ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు ఈ వేస్ట్ నిర్వహణ ప్రతిజ్ఞ చేయడం జరిగినది.ఈ వేస్ట్ నిర్వహణ గురించి ర్యాలీ మరియు మానవహారం నిర్వహించాం.ఈ వేస్ట్ ప్రత్యేక నిర్వహణలో భాగముగా పురపాలక సంఘం పరిధిలో సుమారు 250 కిలోల ఈ వేస్ట్ సేకరించడం జరిగినది.అదేవిధంగా ప్రత్యేకముగా మొక్కలను నాటించు కార్యక్రమములు చేపట్టమైనది.సూళ్లూరుపేట పురపాలక కమిషనర్ పేర్కొన్నారు.

## అరగొండ మేజర్ గ్రామ పంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ర్యాలీ నిర్వహణ

స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-19



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర పథకం అమలులో భాగంగా ఈరోజు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన అరగొండలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నందు ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ ర్యాలీ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రెడ్డి బాబు, ఈవో పిఆర్ అండ్ ఆర్ డి రాఘవేంద్ర రాజు, ఎమ్మార్వో సుధాకర్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, అరగొండ గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ, పంచాయతీ నందు వ్యర్థాలను సేకరించుట వ్యర్థ నిర్వహణ పద్ధతులు సక్రమంగా నిర్వహించడం గురించి అవగాహన కల్పించడమైనది.

## పల్లెనిద్రలో డీఎస్పీ చెంచుబాబు

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 19 :

తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో పల్లెనిద్ర కార్యక్రమం కొనసాగుతోంది.శనివారం సూళ్లూరుపేట మండలం దావదిగుంట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికి సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ట్రాఫిక్



అవగాహన కల్పించారు.ఎల్లవేళలా పోలీసులు ప్రజలతో కలిసి ఉండేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఫ్రెండ్లీ పోలీస్ పథకంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.అనంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను



అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తమ పోలీసులు దృష్టికి తీసుకురావాలంటూ తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.సూళ్లూరుపేట ఎస్ఐ బ్రహ్మనాయుడు,పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎందుకీ పైశాచిక ఆనందం

## సినిమాను చంపే హక్కు మీకు లేదు.. మిమ్మల్ని క్షమించకూడదు

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూలు వస్తున్నాయి. మిశ్రమ స్పందన మధ్య సినిమా తొలిరోజు దాదాపు రూ.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. డిస్ట్రిబ్యూటర్లు పెట్టిందంతా మంగళవారం లోపు తిరిగి వచ్చేస్తుందని కళ్యాణ్ రామ్ ధీమాగా ఉన్నాడు. అయితే విజయశాంతి మాత్రం సినిమాకు నెగెటివ్ రివ్యూ ఇచ్చినవారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఏర్పాటు చేసిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్‌లో విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాను ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక.. సినిమాలపై తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. కొంత మంది కావాలనే శాడిజంతో సినిమాల్ని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతి ఒక్క మూవీ ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్ద మూవీ అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి. సినిమా నచ్చలేదని.. ఖూనీ చేద్దామని కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో ప్రజలు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి.. అంతేకానీ మంచి చిత్రాలను చంపే హక్కు మీకు లేదు. సినిమా ఇండస్ట్రీని బతికించండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు అని విజయశాంతి పేర్కొంది.



# పెళ్లిపై నమ్మకం లేదు

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కుర్ర హీరోయిన్లకు గుబులు పుట్టిస్తోంది. 41 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తరగని అందం.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఇటీవలే ఓ భారీ బ్లా బస్టర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు.. ఇప్పుడు మరో మూవీతో థియేటర్లలో సందడి చేయబోతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు.. పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మరెవరో కాదు.. త్రిష. నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే త్రిష ప్రేమ, పెళ్లి గురించి రోజుకో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే ఎన్నోసార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు రాగా.. తాజాగా మరోసారి వివాహం గురించి తన అభిప్రాయాన్ని బయటపెట్టింది. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని తెలిపిందే. ప్రస్తుతం త్రిష థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న త్రిష.. తాజాగా తనకు పెళ్లి పై ఉన్న అభిప్రాయాన్ని బయటపెట్టింది. మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకంలేదు. నాకు పెళ్లి అయినా ఓకే.. కాకపోయినా ఫర్వాలేదు" అంటూ చెప్పుకొచ్చింది.

# మలయాళంలో హిట్.. తెలుగు రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది రిలీజైన మలయాళ డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'.. తెలుగు ప్రేక్షకుల్ని కూడా బాగానే అలరించింది. ఇందులో హీరోగా చేసిన నస్లేన్ ఇప్పుడు మరో క్రేజీ మూవీతో టాలీవుడ్ లోకి రాబోతున్నాడు. ఆ చిత్ర ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ నెల 10న మలయాళంలో రిలీజైన 'జింఖానా' సినిమా హిట్ అయింది. మెగాస్టార్ మమ్ముట్టి 'బజూక'తో పోటిపడి మరీ ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఏప్రిల్ 25న తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ బట్టి చూస్తే.. అల్లెప్పీలో కొందరు ఆవారా కుర్రాళ్లు అనుకోకుండా బాక్సింగ్ నేర్చుకోవాల్సి వస్తుంది. ప్రారంభంలో కామెడీగానే ఉంటారు గానీ తర్వాత సీరియస్ బాక్సర్స్ అయిపోతారు. మరి చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.



# మహేష్ బాబు మిస్సైన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టిన రామ్ చరణ్

సాధారణంగా సినీరంగంలో ఒక హీరో మిస్సైన సినిమాను మరో చేయడం సహజం. కొన్నిసార్లు ఒక హీరో ఖాతాలో పడాల్సిన హిట్స్ మరో హీరోకు చేరుతుంది. అలాగే కొన్ని డిజాస్టర్స్ సైతం అందుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా కూడా అలాంటిందే. నిజానికి సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ఈ సినిమా అనుకోకుండా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో భారీ విజయాన్ని అందుకున్నారు రామ్ చరణ్. తెలుగు చిత్రపరిశ్రమలో కృష్ణ వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహేష్, రాజకుమారుడు, యువరాజు, మురారి వంటి చిత్రాలతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక పోకిరి సినిమా తర్వాత మహేష్ కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. పోకిరి సినిమాతో అటు మాస్ హీరోగాను ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అయితే మీకు తెలుసా.. మహేష్ బాబు చేయాల్సిన ఓ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు చరణ్. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే ఎవడు. వంశీ పైడిపల్లి మొదట ఈ సినిమాని మహేష్ బాబుతో తీయాలని భావించారట. అయితే అప్పటికే వరుస సినిమాలతో మహేష్ బాబు బిజీగా ఉండడంతో రెండేళ్లు సమయం పడుతుందని తెలిసిందట. మహేష్ బాబు హీరోగా.. జూనియర్ ఎన్టీఆర్ ను అతిథి పాత్రలో తీసుకోవాలని భావించారట. కానీ ఆ సమయంలో తారక్ ఈ గెస్ట్ రోల్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఈ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ సినిమాలో మహేష్ బాబు స్థానంలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించారు. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో కాజల్, శ్రుతి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహేష్ బాబు డైరెక్టర్ రాజమౌళీ తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అటు రామ్ చరణ్ పెద్ది మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.



# తెలుగు నటుడి కారు బీభత్సం..

## వాహనాలపైకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలు

తమిళనాడు చెన్నైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తెలుగు నటుడు, జాతీయ అవార్డు గ్రహీత బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. ఎక్కడుతంగల్ - చెన్నై ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబీ సింహా కారు ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తోంది. ఈ క్రమంలో అలందూర్ మెట్రో స్టేషన్ వైపు ఉన్న కత్తిపార ఫ్లైఓవర్ దిగుతుండగా కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో నటుడు కారులో లేడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాదంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు సహా ఆరు వాహనాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ పుష్పరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాబీ సింహా.. చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు-2', రవితేజ 'డిస్కో రాజా', రజాకార్ తదితర చిత్రాల్లో నటించారు.